# మియాట్‌లో బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ విజయవంతం

**నుంగంబాక్కం:**

స్థానికి పోరూర్‌లోని మియాట్ హాస్పిటల్‌లో మహిళకు నిర్వహించిన బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ విజయవంతం అయింది. ఈ సందర్భంగా మియాట్ వైద్యులు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో సినీ నటిగా పేరుపొందిన ప్రవీణ్ సుల్తానా దితి తలనొప్పితో బాధపడుతుండేది. అక్కడ పలువురు ఈఎన్‌టీ సర్జన్లకు చూపించినా ఫలితం లేకపోయింది. ఈమెకు బ్రెయిన్ ట్యూమర్ వున్నట్లు వైద్య పరీక్షలో నిర్ధారణ అయింది. దీంతో ఆమె మియాట్ వైద్యశాలలో చేరింది. బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ అంటేనే చాలా మంది భయపడిపోతుంటారని, మహిళలలో ఇది మరీ ఎక్కువగా వుంటుందని వైద్యులు తెలిపారు. కానీ, ఇటువంటి వాటికి భయపడకుండా ఆరోగ్యంగా వుంటే చాలని ప్రవీణ్ భావించిందన్నారు. బ్రెయిన్ సర్జరీ అంటే ఇదివరకు జుట్టునంతా తొలిగించడం, ఆపరేషన్ తరువాత తలపై పెద్ద గాట్లు కనపడేవన్నారు.



సర్జరీ విజయవంతంగా నిర్వహించిన మియాట్ వైద్య బృందం

కానీ, మియాట్‌లో నెలకొల్పిన ఆధునాతన నావిగేషన్ ఉపకరణాలను ఉపయోగించి ఎక్కువ జుట్టు తొలగించకుండా, చిన్నగాటుతో నిమ్మకాయ పరిమాణంలో వున్న ట్యూమర్‌ను తొలగించామన్నారు. ఆపరేషన్ పూర్తయిన తరువాత ఆరు గంటలలోనే ప్రవీణ్ పూర్తిగా కోలుకున్నారన్నారు. మరుసటి రోజునే వార్డుకు మార్చిన ఆమె ఇప్పుడు ఆరోగ్యంగా వుందన్నారు. జుట్టు ఎక్కువగా తొలగించనందున ఆమెకు ఆపరేషన్ జరిగిందా అనే అనుమానం వస్తుందన్నారు. బ్రెయిన్ సర్జరీలు అంటే పేషంట్లు భయపడాల్సిన అవసరం లేదని, మియాట్‌లో అధునాతన పరికరాల ద్వారా ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వైద్యులు పేర్కొన్నారు.